


# నవభూమి వరంగల్ అనుబంధం

13 మార్చి ,2025 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ ఫైర్



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు సీఎం. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌తో ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు పోటీ పడట్లేదని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది ప్రభుత్వం, ఉపాధ్యాయులే అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించ బోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు.

ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్ధాలు మాట్లాడు తున్నారన్నారు.

'అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

# కూకట్‌పల్లిలో చైన్ స్నాచింగ్

- ఇంటి లోపలికి వెళ్లి మహిళల మెడలో నుండి పుస్తెలతాడు తెంపుకొని పరారైన దుండగుడు



**కూకట్‌పల్లి, మార్చి 12, నవభూమి ప్రతినిధి:** ఇంటి లోపలికి వెళ్లి మహిళ మెడలో నుండి ఓ దుండగుడు పుస్తెలతాడు తెంపుకొని పరారైన సంఘటన స్థానికంగా పలువురి మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. లక్షల మంది జనంతో.. నిత్యం రద్దీగా ఉండే ఏరియా అది. అందులోనూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు టెంపుల్ ఏరియా అంటే 24 గంటలూ జనం తిరుగుతూనే ఉంటారు. అలాంటి ఏరియాలో.. ఓ చైన్ స్నాచర్ దర్జాగా ఇంట్లోకి వచ్చి మరీ.. మెడలోని బంగారం గొలుసు లాక్కుని వెళ్లటం సంచలనంగా మారింది. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో.. కేపీహెచ్ బీ టెంపుల్ బస్టాప్ సమీపంలోని ఓ ఇంటి ముందు.. ఓ మహిళ ముగ్గు వేస్తుంది. ముసుగు ధరించిన ఓ కుర్రోడు, మంచి నీళ్లు కావాలంటూ ఆ మహిళను అడిగాడు. మంచినీళ్ల కోసం ఆ మహిళ ఇంట్లోకి వెళ్లగానే.. ఆమె వెనక ఆ చైన్ స్నాచర్ కూడా వెళ్లాడు. ఆ మహిళ ఇంట్లోకి వెళ్లిన వెంటనే.. వెనక నుంచి మెడలోని బంగారం మంగళసూత్రం లాక్కుని బయటకు పరిగెత్తాడు. షాక్ అయిన మహిళ పెద్దగా కేకలు వేస్తూ ఇంట్లో నుంచి వీధిలోకి పరుగులు తీసింది. అప్పటికే చైన్ స్నాచర్ అక్కడి నుండి వేగంగా పరిగెత్తుకుని పరారయ్యాడు. ఈ ఘటనతో కేపీహెచ్ బీ కాలనీ ఉలిక్కి పడింది. చైన్ స్నాచర్లకు ఇంతకు బరితెగించారా అంటూ, కాలనీ వాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన అంతా ఆ ఇంట్లోని సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేస్తున్నారు.

## 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

# బీఏసీలో నిర్ణయం



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** తెలంగాణ అసెంబ్లీ బీఏసీ సమావేశం ముగిసింది. అసెంబ్లీ పనిదినాలపై సమావేశంలో చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. ఈనెల 19న బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. రేపు (గురువారం) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 19న బడ్జెట్‌ను శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. 21న బడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారుర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో భారీ పేలుడు



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** హైదరాబాద్ నగరం పరిధిలోని ముషీరాబాద్‌లో బుధవారం రాత్రి భారీ పేలుడు సంభవించింది. స్థానికంగా ఉన్న ఓ ప్లాస్టిక్ గోదాంలో భారీ పేలుడు సంభవించడంతో ఓ కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి.

పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భోలక్‌పూర్ గుల్షన్ నగర్ కట్ని కాంట సమీపంలో ప్లాస్టిక్ గోదాం నిర్వహిస్తున్నారు. అందులో బీహార్‌కు చెందిన ఇసాక్ అహ్మద్(28) ప్లాస్టిక్ వస్తువులు పగులగొట్టి శుభ్రపరిచే పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఓ కెమికల్ డబ్బా పగులగొడుతుండగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. దీంతో ఏం జరిగిందో అర్థం కాకపోగా అందులో పని చేస్తున్న ఇసాక్ అహ్మద్ తీవ్రంగా గాయపడ్డాడు. పేలుడు ధాటికి చేతులు, ముఖం, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన ఎర్రబెల్లి

## బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి మార్చి 12-** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ లో మాజీ ప్రజాప్రతినిధులను ఇటీవల అరెస్టు చేయగా, బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ప్రజాప్రతినిధులను బుధవారం కలిసి సంఘీభావం తెలుపుతూ, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించి, మాజీ ప్రజాప్రతినిధులకు మనోధైర్యం కల్పించారు. ఈసందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులకు క్షమాపణ చెప్పి వెంటనే విడుదల చేయాలి. మాజీ ప్రజా ప్రతినిధులు అసెంబ్లీకి వెళ్లి వారి బాధ చెప్పుకోనీయకుండా అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టడం హీనమైన చర్య. సీఎం రేవంత్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులను అగౌరపరిచాడు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. మాజీ ప్రజా ప్రతినిధులను ఎందుకు పోలీస్ స్టేషన్ లో బంధించారో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు ప్రతి నెల రూ 275కోట్ల నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని మండిపడ్డారు.

# బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణ

**మహబూబాబాద్ టౌన్ మార్చి 12, నవభూమి:** హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ శిక్షణా సంస్థ ద్వారా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ రంగాల్లో బి.సి. విద్యార్థులకు నెలరోజులపాటు నాన్-రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బి.సి. స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.ఎం.పి.వి. ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రైవేటు బ్యాంకుల్లో ఉద్యోగావకాశాలు (ప్లేస్‌మెంట్) కల్పించనున్నట్టు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి, 26 ఏళ్ల లోపు వయస్సు కలిగిన అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నామని, www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షలు లోపున ఉండాలని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసినవారికి ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షలో మెరుగైన మార్కులు పొందిన 30 మందిని ఎంపిక చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 040-29303130 నెంబర్‌ను సంప్రదించాలని డా. ప్రసాద్ సూచించారు

# బొమ్మల వంశీయుల ఆరాధ్య దైవం

## సమ్మక్క- సారలమ్మ క్రీడలు ప్రారంభం

**ఆళ్లపల్లి మార్చి 12 నవభూమి:** ఆళ్ళపల్లి మండల స్థాయి క్రీడలు ప్రారంభమునకు జోగ.రాంబాబు టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు వివిధ పండుగలను జరుపు కుంటారు. గిరిజనుల పండుగలు ఐక్యతకు ప్రతిరూపం ఎంతో సందడిగా ఉంటాయన్నారు. అపురూపం ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లతో జీవనం ఆహార్యం గొప్ప ఐక్యత అడవి తల్లి ఒడిలో నిత్యం ఇలా ప్రత్యేక జీవన శైలి ఆదివాసీలకి సొంతం వాళ్లే దేశానికి మూలవాసులు నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న గిరి మాణిక్యాలు తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఈసం రవీందర్ టీచర్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు భోజ్య, పాయం పాపారావు, పాయం సత్యనారాయణ, సోలం జనార్దన్, గ్రామ పెద్దలు జోగ సారయ్య, చిన గౌరయ్య, గోగ్గల రమేష్, కొమరం, బొర్రయ్య, ఈసం సమ్మయ్య, కనక రాజు, వసంత రావు, రామ చంద్రయ్య, బాబు, రామయ్య,



రమేష్, సత్యం, ఏడుల్లా, రమేష్, బూడిద కొమరం నాగేశ్వరరావు, గ్రామ యూత్ కమిటి, క్రీడాకారులు పాల్గొన్నారు

# మొదటి సీనియర్ సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ - 2025 విజేతలను అభినందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి







**రాయపర్తి మార్చి 12 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మొదటి సీనియర్ సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్షిప్ 2025 విజేతలను అభినందించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరపున200 టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి క్రీడలకు రాష్ట్రం నలుమూల నుంచి సుమారుగామొత్తం 200 దివ్యంగా సిట్టింగ్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది .ఈ మొదటి తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషులు %ు% మహిళల సిట్టింగ్ వాలీబల్ ఛాంపియన్ షిప్-2025 మార్చి 10,11వ తేదిన పారా వాలీబాల్ అసోసియేషన్ అధ్వర్యంలో, ఈ అసోసియెషన్ అధ్యక్షులు, పీసీఐ కార్యనిర్వాహక సభ్యులు సింగారపు బాబు ఘనంగా జరిపించారు. సోమ,మంగళవారాల్లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ క్రీడలకు రాష్ట్రం నలుమూలల నుండి 200 మంది క్రీడాకారులు వివిధ జిల్లాల తరుపున ప్రాతినిధ్యం వహించారు.

వరంగల్ జిల్లా టీం మొదటి ఛాంపియన్ గా అవతరించింది. రన్నర్ అప్ గా మేడ్చల్ టీం వచ్చింది. మిగిలిన జిల్లాల టీంలు కూడా తమ ప్రతిభను కనబరిచారు.. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 200 మంది క్రీడాకారులకు టీ షర్ట్స్ లను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు

# సీఎం సభా ఏర్పాట్ల స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్, ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి





**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 12-** ఈనెల16న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొననున్న భారీ బహిరంగసభ ఏర్పాట్లపై పాలకుర్తి రోడ్లోనీ శివునిపల్లిలో సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సభాఏర్పాట్లపై అదకారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రధాన సభావేదిక ఎక్కడ ఉండాలో, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటుచేయాలో, శంకుస్థాపనలకు సంబందించిన శిలాఫలకాలను ఎక్కడ ఏర్పాటు చేయాలని విషయాలపై అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలకు అందించనున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉంచాలో సభకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సీటింగ్ ఏర్పాటు ఎలాచేయాలని పలు సూచనలిచ్చారు. వివిఐపీ,మీడియా గ్యాలరీ ఏర్పాటు, పార్కింగ్ ఎక్కడ ఉండాలో, హెలి ప్యాడ్ నుండి సీఎం కాన్వాయి ఏరూట్లో రావాలనే అంశాలపై అధికారులతో కులాంకుశంగా చర్చించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేయాలన్నారు. ఈసభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు వంటి వాటిని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని,.ఎక్కడ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ఎక్కడా కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్త కుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈనెల15 సాయంత్రం వరకు సభ ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఆయాశాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డివోలు, వివిధ శాఖల ఎస్ఈలు, డీఈలు, జిల్లా అధికారులు, ఏసీపీలు సిఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# మధ్యలోనే ఆగిపోయిన నూతన అంగన్వాడి భవన నిర్మాణం

- ఒకే భవనంలో రెండు అంగన్వాడి సెంటర్లు
- ప్రభుత్వం త్వరితగతిన నూతన భవనం పూర్తి చేయాలని కోరుతున్న గ్రామస్తులు





**మహాముత్తారం మార్చి12 నవభూమి:** మహాముత్తారం మండలంలోని యామనపల్లి గ్రామంలో ఒకే భవనంలో రెండు అంగన్వాడి సెంటర్లు నడుస్తున్నాయి. తద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం 2021 వ సంవత్సరంలో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారని స్థానిక అంగన్వాడీ టీచర్లు తెలియజేశారు. ఈ నూతన అంగన్వాడి భవనం ప్రారంభించి 4 సంవత్సరాలు అయినా ఇంకా పూర్తి కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భవన నిర్మాణ గుత్తేదారును సంప్రదించగా దానికి సంబంధించిన బడ్జెట్ లేదని బిల్లులు మధ్యలోనే ఆగిపోయాయని అందుకే ఆ భవన నిర్మాణ పనులు నిలిపివేసినట్లు తెలియజేశాడు. ఇంకా ఈ భవనానికి టైల్స్, తలుపులు, కిటికీలు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, తదితర పనులు మిగిలి ఉన్నాయి. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని యామనపల్లి గ్రామ నూతన అంగన్వాడి భావన నిర్మాణంను పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేయాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణం కొరకు భూసేకరణ పై గ్రామసభ





**కాటారం,మార్చి 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినపల్లి,ప్రతాపగిరి గ్రామ పంచాయతీ లో గల బొప్పారం, ప్రతాపగిరి, ధంతలపల్లె ,శ్రీనివాసుపల్లె, మద్రిపల్లి,చింతకాని గ్రామాలలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో బాగంగా కొత్తగా ట్యాంక్ బండ్ లు, కాలువల విస్తరణ కొరకు కావల్సిన 32 ఎకరాల 38 గుంటల భూమి భూసేకరణ కొరకు బుదవారం రోజున అధికారులు భూనిర్వాసితులతో గ్రామసభ నిర్వహించారు.కాటారం తహసీల్దార్ నాగరాజు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి, ఇరిగేషన్ అధికారులు,సర్వే సిబ్బంది,రెవిన్యూ అధికారులు సంయుక్తంగా గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సభలో ట్యాంక్ బండ్, కాలువల నిర్మాణ విస్తరణలో భాగంగా భూమి కోల్పోతున్న బాధితుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు.భూమి కొల్పోతున్న రైతులు మాకు వేరే చోట భూమి ఇవ్వాలని,భూమి కోల్పోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు మొర పెట్టుకున్నారు.అభ్యంతరాల ను పరిశీలించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని కాటారం తహసీల్దార్ నాగరాజు బాధితులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ఎస్డిసి కార్యాలయ సిబ్బంది, ప్రత్యేక నాయబ్ తహశీల్దార్,ఇరిగేషన్ ఏఈ,ఈఈ యాదగిరి, కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, సిబ్బంది,సీనియర్ అసిస్టెంట్, గిర్దావర్, సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్ర్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 12-** జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాల కళాశాలలో నిర్వహించిన కేంద్రంతో పాటు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని అన్నిగదులను సందర్శించి పరీక్ష జరుగుతోన్న విధానాన్ని పరిశీలించారు.ఎంత మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారో? గైర్హాజరయ్యారో? అనే వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్, డీఐఈఓ జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు



# అహింస మార్గం కోసం గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ కార్యక్రమాలు



**మహబూబాబాద్ టౌన్ మార్చి 12, నవభూమి:** గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి సిద్ధాంతాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. సత్యం, ధర్మం, అహింస, ప్రేమ అనే ఆయుధాలతోనే ప్రపంచం శాంతి మార్గంలో ముందుకు సాగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండి మార్చ్ స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని నెలరోజులపాటు నిర్వహించనున్న జిల్లా వ్యాప్తంగా గాంధీ సిద్ధాంతాల ప్రచార కార్యక్రమాలను ఆయన గాంధీ సిద్ధాంతాల కరపత్రాలు, బ్రోచర్ల విడుదలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ, గాంధీ సిద్ధాంతాలకు ప్రపంచంలోని గొప్ప మేధావులు, నాయకులు ఆకర్షితులయ్యారు. మార్టిన్ లూథర్ కింగ్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, దలైలామా, బరాక్ ఒబామా వంటి ప్రముఖులు గాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని తమ జీవితాల్లో ఆచరించారని తెలిపారు. 1930లో గుజరాత్ రాష్ట్రంలోని సబర్మతి ఆశ్రమం నుంచి ప్రారంభమై దండి వరకు 24 రోజుల పాటు సాగిన ఉప్పు సత్యాగ్రహ దండయాత్ర భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అహింసా మార్గానికి నిదర్శనమని గుర్తు చేశారు. నేటి ఆధునిక యాంత్రిక జీవితంలో హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు, అవినీతి, నిరక్షరాస్యత వంటి అనేక సమస్యలు వేధిస్తున్న తరుణంలో గాంధీ సిద్ధాంతాల అనుసరణ ద్వారా సమాజాన్ని మార్గనిర్దేశం చేయవచ్చని డాక్టర్ అశోక్ చెప్పారు. సరైన దిశలో యువతకు దారిచూపిస్తూ, వారికి గాంధీతత్వాన్ని నింపేందుకు గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ సంస్థ శ్రద్ధ వహిస్తోంది. ఈ నెలరోజుల కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, మేధావులు, బుద్ధిజీవులు, సంఘాల నేతలు కలిసి కార్యాచరణలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అదనపు డైరెక్టర్ రాజేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జి.సి.డి.ఓ. విజయ కుమారి, ఏ.సి.జి.ఐ. మందుల శ్రీరాములు పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలకాలి

- భారీ జన సమీకరణతో సీఎంకి కృతజ్ఞతలు తెలపాలి.
- 800కోట్లఅభివృద్ధి పనులకుశంకుస్థాపనతో బహిరంగ సభలో పాల్గొననున్న సిఎం
- నియోజకవర్గ అభివృద్ధికి మరిన్నినిధులను మంజూరు చేయించుకుంధాం
- ఈసభతో నియోజకవర్గంలో బలమేంటో చూపించాలి.
- అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికే తాపత్రయ పడుతున్నాను
- అందరి సహకారంతోనే సాధించగలను.
- మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్
- ఎమ్మెల్యే,కడియం.శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 12-** నియోజకవర్గ ప్రాంత ఆబివృద్ధికి ఈన16వ తేదీన జరిగే సభకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలతా ఘనస్వాగతం పలుకుతూ ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రంలో కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్లో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీకార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం.శ్రీహరి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలోని ఆయా గ్రామాల నుండి జన సమీకరణ వివరాలను గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గఅభివృద్ధికి 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు చేస్తూ శంకు స్థాపనకు స్టేషన్ఘనపూర్ నియోజక వర్గానికి మొదటిసారిగా వస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్ద ఎత్తున జన సమీకరణతో ఘన స్వాగతం పలకాలని తెలిపారు.

ఈసభలోనే నియోజకవర్గ అభివృద్ధికి సీఎంతో మరిన్నిఎక్కువ నిధులను మంజూరు తెచ్చుకోవాలని, కావున ప్రతీ ఒక్కరూ సభను జయప్రదం కావడానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారం కోల్పోయే సరికి కడుపు మండుతోందని,కేటీఆర్, హరీశ్రావు, కవితలు ప్రభుత్వంపై అక్కసుతో మాట్లాడు తున్నారని విమర్శించారు. ఇక కిషన్ రెడ్డి, బండి సంజయ్లు కేంద్ర మంత్రుల%శీ%టూ ఢిల్లీలో కంటే హైదరాబాద్లోనే ఎక్కువగా ఉంటారని, వీరు తెల్లారి లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమే వీరి పననీ ఏద్దేవా చేశారు.అందుకే వారిని దద్దమ్మలని అంటున్నారని, బీజేపీ, బిఆర్ఎస్లు సోషల్ మీడియాలో చేసే విష ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండలప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేలు వేతనం చెల్లించాలి

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 12 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మధ్యాహ్నం భోజనం కార్మికులకు నెలవారి వేతనం పదివేల రూపాయలు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి అమలు చేయాలని ఏఐటీయూసీ నేత, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాయకుడు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. బుధవారం వేంసూర్ రోడ్డు లోని తాపీ వర్కర్స్ యూనియన్ భవనం లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మధ్యాహ్న భోజన పథకంవర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కుంట వెంకమ్మ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులకు 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు ముడువేల వేతనాన్ని పదివేలకు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్లో నిధులు పెంచడం ద్వారా కార్మికులకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత పది నెలకాలంగా కోడి గుడ్ల కొనుగోలు బిల్లులు, 9, 10 తరగతుల మెనూ బిల్లులు చెల్లించలేదన్నారు

# విద్యార్థులే, ఉపాధ్యాయులైన వేళ

## - కొర్లకుంట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవ వేడుకలు



**మహాముత్తారం మార్చి12 నవభూమి:** మహాముత్తారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొర్లకుంట గ్రామ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పాలన దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ... ఈ కార్యక్రమం వలన విద్యార్థులలో నాయకత్వ పటిమ అభివృద్ధి చెందుతుందని విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించడంలో విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో వారిని ఎలా క్రమశిక్షణగా ఉంచాలో అన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. అలాగే వివిధ విషయాల పట్ల ఏకాగ్రతను పెంపొందించుకుంటారని వారు అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కృష్ణ మోహన్, మీన సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, ఉమా పాల్గొన్నారు.

# చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

## మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, కడియం. శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్12-** జిల్లాలోని చిల్పూర్ మండల కేంద్రంలో చెల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవానికి బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేకి పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో ఆలయఅర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారి కల్యాణ వేడుకను విక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,చిల్పూర్ శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజక వర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు.ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఈవో, మండల ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏఎమ్మార్ నిధులు ఖర్చు చేసి సియస్ఆర్ నిధుల పై విచారణ చేయాలి

- ఏఎమ్మార్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సపరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ మందులకు ప్రైవేటు బిల్లులతో సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారు
- ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లను సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్



**భూపాలపల్లి,మార్చి 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ కంపెనీ సియస్ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్)నిధుల ఖర్చుల వివరాలను వెల్లడించకుండా ఏఎమ్మార్ అధికారులే తమ ఇష్టానుసారంగా వాడుకుంటు భూ నిర్వాసిత గ్రామల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా నిధులు కాజేస్తున్న ఏఎమ్మార్ సంస్థ పై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసు కోవాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్ర మైన తాడిచర్ల లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎమ్మార్ వైద్య సిబ్బందితో ఏఎమ్మార్ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన ప్రభుత్వ మందులకు ప్రైవేటు బిల్లులతో పెద్ద ఎత్తున సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆస్పత్రితో సంబంధం లేకుండా ఏఎమ్మార్ కంపెనీ సపరేట్ డీస్పెన్సరీ ఏర్పాటు చేసుకుని వైద్య సేవలు అందించాలని కానీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు జిల్లా వైద్యాధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ దావఖాన లో ఏఎమ్మార్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి సియస్ఆర్ నిధులను కాజేస్తున్నారని ఆరోపించారు.అలాగే మండలంలో సియస్ఆర్ నిధులతో తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల,చిన్నతూండ్ల తదితర గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తప్పుడు బిల్లులతో నిధులను పక్కదారిపట్టిస్తున్నారన్నారు. ఓసిపి కి 500 మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న నివాస గృహాలను సేకరించేందుకు చర్యలు తీసు కోవాలని ఓసిపి వెదజల్లే దుమ్ము ధూళి,కాలుష్యం కారణంగా అనేక మంది నిర్వాసితులు దగ్గు,దమ్ము తదతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే డేంజర్ జోన్ గృహాల సేకరణకు చర్యలు తీసుకుని నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి,దారకొండ శంకర్,మినుగు నగేష్,రాగం విజయ్ కుమార్, పోలోజి సత్యనారాయణ పాల్గొన్నారు

# మండలంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- అతని వద్ద నుండి 12 కిలోల 765 గ్రాముల గంజాయి స్వాధీనం
- రిమాండ్ కు తరలింపు
- డేగ కళ్ళతో అడివిముత్తారం పోలీసుల పాగా
- పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**మహాముత్తారం మార్చి12 నవభూమి:** భూపాలపల్లి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయడంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ కిరణ్ ఖారే ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో నిన్న అనగా తేదీ: 11/03/2025 రోజున మహాముత్తారం మండలంలో గంజాయి విక్రయిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన గణేష్ ఠాకూర్ తండ్రి పేరు నర్సింగ్ ఠాకూర్, వయసు 49 సంవత్సరాలు, నాయి బ్రాహ్మణి కులానికి సంబంధించిన వ్యక్తిని అడవిముత్తారం పోలీసులు అరెస్టు చేసి పట్టుకున్నారు. ఈ వ్యక్తి బీహార్ రాష్ట్రంలోని నలంద జిల్లాలోని గౌరీ ఇతని స్వగ్రామం, కాగా గత మూడు సంవత్సరముల నుండి ఘన్పూర్ మండలం చెల్పూరు గ్రామం లో రైస్ మిల్ నందు గుమాస్తాగా పనిచేస్తూ, గుమాస్తాగా వచ్చే జీతం డబ్బులు సరిపోక అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలనే ఆశతో విశాఖపట్నం మారుమూల ప్రాంతాల నుండి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి మహాముత్తారం మండలం పరిసర గ్రామాలలో దానిని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకుగాను రాగా అతనిని ముందస్తు సమాచారంతో అడవిముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తన సిబ్బందితో కలిసి యామాన్ పల్లి గ్రామ శివారులో గల చెరువు వద్ద పట్టుకొన్నారు. అతని వద్ద నుండి 12 కిలోల 765 గ్రాముల గంజాయిని సీజ్ చేసి అతనిపైన ఎన్డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని పోలీసులు తెలియజేశారు. ఇతడు ఇంతకుముందు ఇదేవిధంగా ఘన్పూర్ పోలీస్ స్టేషన్లో గంజాయి విక్రయిస్తూ పట్టుబడగా కేసు నమోదు చేసి జైలుకు పంపగా బెయిలు పై ఇటీవలే బయటికి వచ్చి మరల అదేవిధంగా గంజాయి రవాణా చేయగా పట్టుబడవడమైనది. ఈ విధంగా ఎవరైనా గంజాయిని సరఫరా చేసిన, కలిగి ఉన్న, వాడుతున్న వారి పైన కఠినతరంగా చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాటారం డిఎస్పి శ్రీ జీ. రామ్మోహన్ రెడ్డి గారు తెలియజేశారు. ఇట్టి విలేకరుల సమావేశంలో కాటారం సిఐ నాగార్జున రావు, సిసిఎస్ ఎస్ఐ భాస్కర రావు, అడవిముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయ రంగం సంక్షోభానికి పాలకులే కారణం

**గార్ల , నవభూమి, మార్చి 12:** కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడి పోయిందని ఏఐకెఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. గార్ల మండలం మద్ది వంచ గ్రామంలోని గిరి ప్రసాద్ భవనంలో బుధవారం జరిగిన రైతు సంఘం మండల మూడవ మహాసభలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని, నష్టాల బారిన పడుతున్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని,కేంద్ర ప్రభుత్వ నల్ల చట్టాలను రద్దు చేయాలని,పెండింగ్ ఉన్న రుణ మాఫీ బకాయలను విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈనెల 18వ బయ్యారం మండల కేంద్రంలో జరిగే జిల్లా మూడవ మహాస




భలను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన మండల రైతు సంఘం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా రాగం రమేష్, సోమనబైన కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత రైతు సంఘం పతాకాన్ని సీనియర్ నాయకుడు కట్టె బోయిన బిక్షమయ్య ఆవిష్కరించగా మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఆస్తి నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన సీఐ

### పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి మార్చి 12–** జనగామ జిల్లా పాలకుర్తి మండలం దర్దేపల్లి సమీపంలోని సిరిసన్నగూడెం, వల్మిడి, కుర్మగూడెం, మల్లంపల్లి గ్రామం క్రాస్ రోడ్, కంబాలకుంట తండాలను పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సందర్శించి, ఆస్తి నేరాల గురించి అవగాహన కల్పించడంతో, ఆస్తి నేరాలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాల్లో సీసి టీవీ నిఘా కెమెరాలను ఏర్పాటు చర్యలకై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీపీఎస్ మల్లంపల్లి పాఠశాలను సందర్శించి, పాఠశాల పిల్లలతో బాగా చదువుకోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, మొబైల్‌లో ఆటలు ఆడకూడదని, గ్రౌండ్ లో ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచించారు

# ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుకుందాం

- మహాసభ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ప్రమోద్ కుమార్
- జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, గంగిశెట్టి.ప్రమోద్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 12–** ఆర్యవైశ్యులు సంఘటితంతో ఐక్యతను ముందుకు నడిచేవిధంగా చాటుకుంధామని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా బుధవారం జిల్లాలోని బచ్చన్నపేట మండలం ప్రముఖ పుణ్య క్షేత్రం కొడవటూరు సిద్ధలగుట్ట శ్రీవాసవి నిత్యాన్న సత్రంలో జిల్లా బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు కొత్తపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శి పులిగిల్ల కనకయ్య, కోశాధికారి కాపర్తి హరిప్రసాద్, ముఖ్య సలహాదారులు జిల్లా బుచ్చయ్య,, గందె బాలకిషన్, జిల్లా శివకుమార్, పులిగిల్ల అంజయ్య, రామిని మదన్,శర్వీరాల.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పిన్నా సురేందర్, పులిగిల్ల పూర్ణచందర్, పుసనాల రమేష్, బుస్సా ఉప్పలయ్య, జిల్లా రాజేశ్వర్, వీరమల్లయ్య, సహాయ కార్యదర్శి మొగులపల్లి వెంకన్న, దొంతుల అజయ్, దొంతుల రాజు, కొత్త శ్రీనివాస్,గౌతు సంతోష్ శ్రీనివాస్, ఓరుగంటి వెంకటేశం, కాపర్తి జగదీశ్వర్, జిల్లా హరి కిషన్లతో పాటు22మందికార్యవర్గసభ్యులచే ప్రమాణస్వీకారంచేయించారు.ఆర్యవైశ్యులు ఐక్యతతో మన అభివృద్ధికి దోహదపడు తుందని ప్రమోద్కుమార్ తెలిపారు.జిల్లాలో ఆర్యవైశ్య కుటుంబాలకు ఎల్లవేళలా అను నిత్యం అండగా ఉంటామన్నారు.ఇంకా అనేక సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతం చేస్తామన్నారు. ప్రస్తుత నూతన మండల కమిటీ చురుకుగా పనిచేస్తూ మన ఉన్నతికి బాటలు వేయాలన్నారు. ఈకార్య క్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు జిల్లా రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, కోశాధికారి బెజుగం బిక్షపతి, లయన్ రీజియన్ చైర్మన్ పడకండి రవీందర్, జోన్ చైర్మన్ మాశెట్టి వేణుగోపాల్,వాసవి ఉపాసకులు తెలంగాణ ధార్మికసంస్థచైర్మన్ డాక్టర్ వ%శీ%గపల్లి .అంజయ్యస్వామి, జనగామ, సిద్దిపేట జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు వంగపల్లి వెంకటేశం, దొంతుల చంద్రమౌళి, తడక లింగం, పోకల లింగయ్య,, పజ్జూరి జయహరి, మహంకాళి హరిచంద్ర గుప్తా, కొత్తపల్లి కాశీపతి ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు దంపతుల వివాహా వార్షికోత్సవ వేడుకలు



**పాలకుర్తి నవభూమి మార్చి 12–** జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పెళ్లిరోజు సందర్భంగా మండల బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్,చింత రవి,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్,మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య,మండల యూత్ అధ్యక్షులు బాణోత్ నవీన్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా ఎర్రబెల్లి ఉష - దయాకర్ రావు

# వివాహా వార్షిక మహోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు





**రాయపర్తి మార్చి 12 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో మండల పార్టీ ఆధ్వర్యంలోరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు – ఉషామ్మ దంపతులకు" పెళ్లిరోజు శుభ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ ఉషా దయాకర్ రావు దంపతులు ప్రజాసేవలో ఎప్పుడు ముందుంటున్నారని ఎలాంటి ఆపద వచ్చినా కష్టాలు వచ్చినా ముందుండి నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారని ఇలాంటి దంపతులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాల ఇవ్వాలని ఉషా దయాకర్ రావు అభిమానులు మండల నాయకులు సీనియర్ నాయకులు కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ముఖ్య నాయకులు బందెల బాలరాజు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఆనంతుల కృష్ణ రెడ్డి, గబ్బేట యాకయ్య, యాదగిరి రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి లిచందు రామ్,యూత్ నాయకులు చందు సతీష్, సాంబ శివ, ఐత రవి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, పిరని రవీందర్, కృష్ణ కాంత్, ఉష దయాకర్ రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఉద్యమాలకు స్పందించిన సర్కార్

- కిషన్ రావు పల్లి నుండి భూపాలపల్లి రోడ్డు నిర్మాణం కోసం జీవో 113 జారి
- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన బండ శ్రీకాంత్ పటేల్ బిజేపి మండల అధ్యక్షులు



**మలహార్రావ్/మహాముత్తారం మార్చి12 నవభూమి:** పెద్దతుండ్ల, తాడిచెర్ల, మల్లారం ,అడువాలపల్లి ,చిన్నతుండ్ల, దుబ్బపేట, గాదం పల్లి, కిషన్ రావు పల్లి ,రావులపల్లి గ్రామ ప్రజల పక్షాన మరియు బారతీయ జనతా పార్టీ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 113 ని పబ్లిసిటీకి, పాలాభిషేకాలకు, బాణసంచా పేల్చి సంబరాలకే కాకుండా త్వరిత గతిన టెండర్లను పిలిచి పనులు వేగవంతం చేస్తే ప్రజలకు మీ పైన నమ్మకం కుదురుతుందన్నారు. ఆనాటి మంథని మాజీ ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీపాద రావు గారు ఆరేవాగు పై నుండి రోడ్డు కోసం శిలాపలకలు వేసి గాలికొదిలేసిన విషయం అందరికి తెలిసిందే. ఇప్పటికయినా మలహర్ మండలంలోని తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల,చిన్న తూండ్ల, గ్రామాలను మిద ఇప్పటికి అయిన దృష్టి సారించింది బహ్యాప్రపంచానికి పరిచయం చేయాల్సింది గా మలహర్ మండల ప్రజానీకం తరఫున వేడుకోవడం జరుగుతుంది. ఏప్రిల్ 1వ తేదీ వరకు ఈ రోడ్డుకు సంబంధించినటువంటి టెండర్లను పిలిపించి పని మొదలుపెట్టని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ గ్రామాన ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రజాసంఘాల అండతో ప్రతి గ్రామంలో ఉద్యమాలు నిర్వహిస్తామని శ్రీకాంత్ తెలియజేశారు.